ముఖ్యమంత్రికి ఆహ్వానం



సీఎం రేవంత్ రెడ్డిని ఆహ్వానిస్తున్న టీఎన్జీఓ నేతలు మారం జగదీశ్వర్, సత్యనారాయణ గౌడ్

కాచిగూడ: టీఎన్జీఓస్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సరం 2024 డైరీ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరు కావాలని కోరుతూ మంగళవారం టీఎన్జీఓస్ సెంట్రల్ యూనియన్ ప్రధాన కార్యదర్శి మారం జగదీశ్వర్ ఆధ్వర్యంలో యూనియన్ ప్రతినిధులు సీఎం రేవంత్ రెడ్డిని కలిసి ఆహ్వానించారు. కార్యక్రమంలో సెంట్రల్ యూనియన్ అసోసియేట్ ప్రెసిడెంట్, టీటీఎన్జీవోస్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడు డాక్టర్ ముత్యాల సత్యనారాయణ గౌడ్, యూనియన్ అసోసియేట్ అధ్యక్షుడు కస్తూరి వెంకటేశ్వర్లు, హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు ముజీబ్ హుస్సేన్ పాల్గొన్నారు.

దేశం గర్వపడేలా రామమందిర నిర్మాణం

అంబర్‌పేట్: దేశం గర్వపడేలా ఆయోధ్యలో రామమందిరం నిర్మాణం జరిగిందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. మంగళవారం బాగ్ అంబర్‌పేట్‌లోని సోమసుందర్‌నగర్ కాలనీ వేల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు సమావేశానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయోధ్య రామమందిర నిర్మాణ విశేషాలను వివరించారు. 500 ఏళ్లుగా దేశ ప్రజలు రామ మందిరం కోసం ఎదురుచూస్తున్న వారందరి కల ఈ నెల 22న నేరవేరనుందన్నారు. అయోధ్య నుంచి వచ్చే అక్షింతలను స్వీకరించాలని ప్రజలను కోరారు. ఈ నెల 22న రామమందిర ప్రారంభోత్సవాన్ని అన్ని ఆలయాల్లో ప్రత్యక్ష ప్రసారాన్ని ఏర్పాటు చేసుకుని వీక్షించాలని కేంద్రమంత్రి పిలుపునిచ్చారు. ప్రతి ఇంట్లో 5 రామ దీపాలను వెలిగించాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు గౌతమ్‌రావు, నాయకులు, అజయ్‌కుమార్, చుక్క జగన్, కాలనీ అసోసియేషన్ నాయకులు చంద్రశేఖర్, జెవై శాస్త్రి, రాకేశ్ శర్మ, బీఎస్ శర్మ, విష్ణువర్ధన్‌రెడ్డి, అన్నపూర్ణ, అచ్చిని రమేశ్, ఈఎస్ ధనంజయ్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

దివ్యాంగులకు సమాన అవకాశాలు

కాచిగూడ: దేశంలో సుమారుగా మూడు శాతానికి పైగా ఉన్న దివ్యాంగుల సంక్షేమం కోసం ప్రధానమంత్రి నరేంద్రమోదీ అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారని కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి అన్నారు. మంగళవారం బర్కత్‌పురలోని ఆయన నివాసంలో అఖిల భారత వికలాంగుల హక్కుల వేదిక జాతీయ అధ్యక్షుడు కొల్లి నాగేశ్వర్ రావు రూపొందించిన 2024 కేలండర్‌ను కిషన్ రెడ్డి ఆవిష్కరించారు. దేశంలో దివ్యాంగులకు సమాన అవకాశాల కల్పనలో కేంద్ర ప్రభుత్వం ముందు ఉంటుందని, నరేంద్రమోదీ నేతృత్వంలో వికలాంగులకు 2016 వికలాంగుల హక్కుల చట్టం తీసుకొచ్చి రిజర్వేషన్లను మూడు శాతం నుంచి 7 శాతం పెంచామన్నారు. దివ్యాంగుల కేటగిరీని ఏడు నుంచి 21 రకాలకు పెంచిన ఘనత బీజేపీ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు.



దివ్యాంగుల కేలండర్‌ను ఆవిష్కరిస్తున్న కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి

శుభాకాంక్షలు



తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబును ముషీరాబాద్ నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ నాయకులు మంగళవారంకలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. మంత్రిని కలిసిన వారిలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు పొన్నాడ సుబ్రహ్మణ్యం, అడిక్‌మెట్ డివిజన్ మాజీ అధ్యక్షులు నాగేంద్రప్రసాద్, కర్ణం సురేష్ తదితరులు ఉన్నారు.



ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్‌కు నూతన సంవత్సరం సందర్భంగా లక్ష్మిగణపతి దేవాలయం చైర్మన్, ముషీరాబాద్ నియోజకవర్గ మీడియా సెల్ ఇన్‌చార్జీ ముచ్చుకుర్తి ప్రభాకర్, సీనియర్ నాయకులు శంకర్‌ముదిరాజ్, ఎం.వి.జనార్దన్ తదితరులు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

జన్మదిన శుభాకాంక్షలు..



మాజీ ఎమ్మెల్యే సీనియర్ కాంగ్రెస్ నేత ఎం.కోదండరెడ్డి జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా నియోజకవర్గానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నేతలు సి.ఎస్.కేశవ్, శ్రీరాములయాదగిరి, వేణుబాబుగౌడ్, జశ్వంత్ తదితరులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. –ముషీరాబాద్

5న జీరో జీఎస్టీ ఉద్యమ ద్వితీయ వార్షికోత్సవం



మాట్లాడుతున్న కందగట్ల స్వామి

కాచిగూడ: చేనేతపై జీరో జీఎస్టీ ఉద్యమ ద్వితీయ వార్షికోత్సవాన్ని ఈ నెల 5న నారాయణగూడలోని పద్మశాలి భవన్‌లో నిర్వహిస్తున్నట్లు అఖిల భారత పద్మశాలి సంఘం జాతీయ అధ్యక్షుడు కందగట్ల స్వామి, చేనేత విభాగం అధ్యక్షుడు యర్రమాద వెంకన్న నేత తెలిపారు. మంగళవారం నారాయణగూడలోని పద్మశాలి భవన్‌లో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం చేనేత రంగంపై జీఎస్టీని 12 శాతానికి పెంచాలని సంకల్పించినప్పుడు చేనేతపై జీఎస్టీ పన్నును పూర్తిగా తొలగించాలని 2022 జనవరి 5న రాష్ట్ర వ్యాప్తంగా హ్యాండ్లూమ్ మార్చ్ నిర్వహించినట్లు తెలిపారు. కేవలం తెలంగాణకే పరిమితం కాకుండా పలు రాష్ట్రాలలో హ్యాండ్లూమ్ మార్చ్‌ను నిర్వహించి జీరో జీఎస్టీ ఉద్యమాన్ని దేశ వ్యాప్తం చేశామన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే 5శాతం జీఎస్టీని పరిహారంగా చెల్లిస్తామని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ జడ్చర్ల సభలో ఇచ్చిన హామీని అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో జెల్లా మార్కండేయులు, వనం విశ్వనాథం, వనం దుశ్యంతల, పుట్టా పాండురంగయ్య, నక్క వేణుమాధవ్, తిలక్, జెల్లా నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

నూతన సంవత్సర శుభాకాంక్షలు



చిక్కడపల్లి: నూతన సంవత్సరం సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి మంగళవారం టీజేఎస్ చైర్మన్ ప్రొఫెసర్ ఇటిక్యాల పురుషోత్తం, కన్వీనర్ ఎం.వేణు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

వాకర్స్ క్లబ్ నూతన కార్యవర్గం ఏర్పాటు

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: వాకర్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సెంట్రల్(సుందరయ్య పార్కు) నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఆర్.వివేక్, ప్రధాన కార్యదర్శిగా బి.వెంకటస్వామిగౌడ్, కోశాధికారిగా సిరిగిరి కిరణ్, ఉపాధ్యక్షులుగా రాజు, జాయింట్ సెక్రటరీగా కూరగాయల శ్రీను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం సుందరయ్య పార్కులో జరిగిన నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్, అతిథులుగా రాంనగర్ డివిజన్ కార్పొరేటర్ కె.రవిచారి, యువజన నాయకులు ముఠా జైసింహ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముఠా గోపాల్ మాట్లాడుతూ పార్కు అభివృద్ధికి గతంలోనే రూ.80 లక్షలు ఖర్చు చేశామని మరిన్ని నిధులు కేటాయించి అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వెంకటకృష్ణారావు, రమేష్‌రెడ్డి, మురళీకృష్ణ, పి.రాజేంద్రప్రసాద్‌గౌడ్, వి.నాగభూషణం, సంపత్‌రెడ్డి, డాక్టర్ సునీల్, సంతోష్‌గౌడ్, దామోదర్‌రెడ్డి, వై.శ్రీనివాసచారి, డాక్టర్ రామానందం, నిరంజన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్

వస్తు నాణ్యతపై దృష్టి సారించాలి



విజేతలకు బహుమతులు అందజేస్తున్న డాక్టర్ సరోజా వివేక్

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: నాణ్యతా ప్రమాణాలు కలిగిన వస్తువులనే వినియోగించాలని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విద్యా సంస్థల కరస్పాండెంట్ డాక్టర్ సరోజా వివేక్ అన్నారు. మంగళవారం బాగ్‌లింగంపల్లిలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కళాశాలలో భారతీయ ప్రమాణాల సంస్థ హైదరాబాద్ శాఖ ఆధ్వర్యంలో వస్తు నాణ్యతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిత్యం మనం ఉపయోగించే వివిధ రకాల వస్తువుల్లో నాణ్యత ఉండటం లేదన్నారు. అనేక వస్తువులను కల్తీ చేస్తూ వినియోగదారులను మోసం చేస్తున్నారన్నారు. నాణ్యమైన వస్తు సేవలు అందించాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోని ఐఎస్ఐ అనేక రకాల ఉత్పత్తులను, సేవలను నాణ్యతను పరిశీలిస్తుందన్నారు. నాణ్యత లోపిస్తున్న ఉత్పత్తి సంస్థలపై చట్టపరమైన చర్యలు ప్రభుత్వం తీసుకుంటున్నా అనేక రకాలుగా వినియోగదారులు మోసపోతున్నారన్నారు. విద్యార్థి దశ నుంచే నాణ్యమైన వస్తు సేవల ఉత్పత్తిపై అవగాహన కలిగి ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు స్టాండెర్డ్ రైటింగ్ కాంపిటీషన్ పోస్టర్ మేకింగ్ కాంపిటీషన్ నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ విఠలాచారి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు నూతన సంవత్సర శుభాకాంక్షలు



ముషీరాబాద్: ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్‌ను అడిక్‌మెట్ డివిజన్ బీఆర్ఎస్ నేతలు మంగళవారం ఆయన నివాసంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో డివిజన్ అధ్యక్షులు బల్లా శ్రీనివాస్‌రెడ్డి, మహ్మద్ ఖదీర్, ఆకారం శ్రీనివాస్, అబ్బు, ధర్మ, రామస్వామి, యూనస్, నాగులు ఉన్నారు.

అర్హులందరూ దరఖాస్తు చేసుకోవాలి

చిక్కడపల్లి: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఆరు గ్యారంటీల అమలు కోసం ప్రజా పాలనలో అర్హులందరూ దరఖాస్తు చేసుకోవాలని యువజన కాంగ్రెస్ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి ఎం.అనిల్‌కుమార్‌యాదవ్ అన్నారు. మంగళవారం గాంధీనగర్ డివిజన్ వివిగిరి నగర్‌లో యువజన కాంగ్రెస్ నాయకుడు సాయికీర్త్(బాబ్జీ) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పార్టీ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. నాయకులు గుర్రం చంద్రకళ శంకర్, మాజీ కార్పొరేటర్ అరుణ జయేందర్‌బాబు, నాయకులు అభిషేక్ కెనడీ, మారిశెట్టి నర్సింగ్‌రావు, గుండు జగదీష్ బాబు, శీలం సత్యనారాయణ, జానకి సుధాకర్, సురేష్, నవీన్, సలీమ్, రాజు, రమేశ్, మధుమతి పాల్గొన్నారు.



గాంధీనగర్‌లో కాంగ్రెస్ కార్యాలయ ప్రారంభోత్సవంలో అనిల్‌కుమార్‌యాదవ్

దళిత జన బాంధవుడు భాగ్యరెడ్డి వర్మ

చిక్కడపల్లి: అంబేద్కర్ కన్నా ముందుగానే తెలంగాణ నేలపై ఆవిర్భవించిన భాగ్యరెడ్డి వర్మ దీనుల ఉద్ధరణ కోసం పోరాడిన మహనీయుడని అని సీపీఎం నాయకుడు, మాజీ శాసన సభ్యుడు సంధ్యాల నర్సింహారెడ్డి అన్నారు. మంగళవారం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని కళాసుబ్బారావు కళా వేదికపై గానసభ నిర్వహిస్తున్న శ శతాబ్ది పూర్వ మహనీయుల యాదిలో కార్యక్రమంలో భాగంగా భాగ్యరెడ్డి వర్మ సంస్మరణ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని నివాళులర్పించారు. ఈ సందర్భంగా నర్సింహారెడ్డి మాట్లాడుతూ అణగారిన వర్గాల ప్రజలకు విద్య అందుబాటులోకి తేవాలన్న లక్ష్యంతో ఆది హింద్ విద్యాలయాన్ని ఏర్పాటు చేసి ఉచిత విద్య అందించిన భాగ్యరెడ్డి వర్మ సదా చిరస్మరనీయులన్నారు. ఆయన నైజాం పాలిత ప్రాంతాల్లో వివక్షకు వ్యతిరేకంగా నిరంతర పోరాటం చేశారన్నారు. అయితే చరిత్రలో ఆయనకు తగిన గుర్తింపు రాలేదన్నారు. గానసభ అధ్యక్షుడు కళా జనార్దనమూర్తి అధ్యక్షత వహించిన కార్యక్రమంలో గాయకుడు రామ సుబ్రహ్మణ్యం, సినీ నిర్మాత రామ సత్యనారాయణ, సమాజ సేవకుడు మూర్తి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే నంద్యాల నర్సింహారెడ్డి

పాలక వర్గాలను నియమించాలి

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: రాష్ట్రంలో బీసీ కులాలకు పాలక వర్గాలను నియమించాలని జాతీయ ఎంబీసీ సంఘాల సమితి జాతీయ కన్వీనర్ కొండూరు సత్యనారాయణ అన్నారు. మంగళవారం ఆయన బాగ్‌లింగంపల్లిలో విలేకరులతో మాట్లాడుతూ కొత్త బడ్జెట్‌లో ఎంబీసీలకు జనాభా ప్రాతిపదికన నిధులు కేటాయించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కోరారు. బీసీ, ఎంబీసీ కార్పొరేషన్‌లో వ్యక్తిగత రుణాలతో పాటు బీసీ కులాల ఫెడరేషన్‌లో వివిధ కులవృత్తి దారులు ఏర్పాటు చేసుకున్న సొసైటీల ద్వారానే నిధులు మంజూరు చేసేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అత్యంత వెనుకబడిన కులాల సంక్షేమంపై కాంగ్రెస్ ప్రభుత్వం శ్రద్ధ చూపాలని కోరారు.

భారీగా ట్రాఫిక్‌జామ్

కవాడిగూడ: హిట్ అండ్ రన్ కేసుల్లో రూ.7లక్షల జరిమానా, 10 ఏళ్ల జైలు శిక్షణ నిబంధనను ఉపసంహరించాలని డిమాండ్ చేస్తూ ట్రక్, ట్యాక్సీ, బస్సు డ్రైవర్లు చేపట్టిన దేశవ్యాప్త సమ్మె కారణంగా నగరంలో పెట్రోలు బంక్‌లు మూతపడతాయనే వార్త సోషల్‌మీడియాలో వైరల్ కావడంతో వాహనదారులు ప్రెటోలు కోసం బంక్‌ల్లో బారులు తీరారు. దీంతో లోయర్ ట్యాంక్‌బండ్, కవాడిగూడ, పలు పెట్రోలు బంక్‌ల్లో వందలాది మంది వాహనదారులు బారులు తీరడంతో రోడ్లపై భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ఒకేసారి వందలాది వాహనాలు రావడంతో వారిని నియంత్రించడం పెట్రోల్ బంక్ సిబ్బందికి తలనొప్పిగా మారింది. ట్రాఫిక్ పోలీసులు ఆయా ప్రాంతాల్లో ట్రాఫిక్‌ను క్లియర్‌చేశారు. ట్రక్ డ్రైవర్లు సమ్మె విరమించిన వార్త తెలుసుకుని వాహనదారులు వెనుదిరిగి వెళ్లిపోవడం కొసమెరుపు.



కవాడిగూడలోని పెట్రోల్ బంక్ వద్ద బారులు తీరిన వాహనదారులు

నేడు మెగా హిందీ మ్యూజికల్ నైట్

చిక్కడపల్లి: ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పి.వెంకటేశ్వర్‌రావు నిర్వహణలో బుధవారం మెగా హిందీ మ్యూజికల్ నైట్ శీర్షికతో సంగీత విభావరిని నిర్వహిస్తున్నట్లు ప్రముఖ గాయని ఆమని తెలిపారు. మంగళవారం ఆమె వివేకనగర్‌లో మాట్లాడుతూ ఈ నెల 3న మధ్యాహ్నం త్యాగరాయ గానసభలో కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా వివిధ రంగాలకు చెందిన ప్రముఖులకు స్నేహమిత్ర అవార్డులను ప్రదానం చేయనున్నట్లు తెలిపారు.

శభాష్ ముషీరాబాద్ పోలీస్..



తల్లిదండ్రులతో మునావర్

ముషీరాబాద్: అదృశ్యమైన బాలుడిని 24 గంటల్లో తల్లిదండ్రుల చెంతకు చేర్చి ముషీరాబాద్ పోలీసులు శభాష్ అనిపించుకున్నారు. వివరాల్లోకి వెళితే.. ముషీరాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని భోలక్‌పూర్‌కు చెందిన అన్వర్ కుమారుడు షేక్ మునావర్(12) స్థానిక అంజుమన్ స్కూల్‌లో చదువుకుంటున్నాడు. సోమవారం ఉదయం స్కూల్‌కు వెళ్లిన అతను తిరిగి రాలేదు. దీంతో తండ్రి ముషీరాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఇన్‌స్పెక్టర్ వెంకట్‌రెడ్డి పర్యవేక్షణలో ఎస్సై ప్రేమ్ కుమార్ దర్యాప్తు చేపట్టారు. మూడు బృందాలను ఏర్పాటు చేసి సీసీ కెమెరాల ఆధారంగా గాలింపు చేపట్టిన పోలీసులు ట్యాంక్‌బండ్‌పై తిరుగుతున్న మునావర్‌ను గుర్తించి తల్లిదండ్రులకు అప్పగించారు. 24 గంటల్లోనే తమ బాలుడి అచూకీ కనుగొన్న ముషీరాబాద్ పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. చదువు ఇష్టంలేక బయటికి సదరు బాలుడు పోలీసులకు తెలిపాడు.

ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి



నారాయణగూడ ఐపీఎంలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

కాచిగూడ: ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు టీఎన్జీఓస్ సెంట్రల్ యూనియన్ ఎల్లప్పుడూ ముందుంటుందని టీఎన్జీవోస్ సెంట్రల్ యూనియన్ అధ్యక్షుడు, టీటీఎన్జీవోస్ గచ్చిబౌలి హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడు డాక్టర్ ఎం.సత్యనారాయణ గౌడ్ అన్నారు. టీఎన్జీవోస్ ఐపీఎం యూనిట్ ఆధ్వర్యంలో మంగళవారం నారాయణగూడలోని ఐపీఎంలో ఏర్పాటు చేసిన నూతన సంవత్సర వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని కేక్ కట్ చేసి ప్రసంగించారు. అనంతరం ఐపీఎం డైరెక్టర్ డాక్టర్ సి.శివలీలను టీఎన్జీఓస్ నేతలు కలిసి బొకే అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఐపీఎం డాక్టర్ అన్నపూర్ణ, టీఎన్జీఓస్ నేతలు జి.మల్లారెడ్డి, రాజేశ్వర్ రావు, యూనిట్ అధ్యక్షుడు ఎం.శ్రీనివాస్ రావు, ప్రధాన కార్యదర్శి ప్రదీప్, పి. శ్రీరామ్, ప్రశాంత్, రమేష్ బాబు, రమేష్, పద్మావతి, భారతి, సబిత, హబీద్, జాహంగీర్, సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

పీహెచ్‌సీ సిబ్బందికి స్వెట్టర్ల పంపిణీ



స్వెట్టర్లు పంపిణీ చేస్తున్న మహ్మద్ షాహెద్, జాఫర్

ముషీరాబాద్: ముషీరాబాద్, భోలక్‌పూర్ పట్టణ, ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాల్లో పని చేస్తున్న ఏఎన్ఎంలు, ఆశావర్కర్లకు హిదాయత్ వెల్ఫేర్ ఫౌండేషన్ అధ్యక్షులు మహ్మద్ షాహెద్ మంగళవారం స్వెటర్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మెక్రిన్, డాక్టర్ దీప్తి, పిహెచ్ఎన్ భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా భజ గోవిందం సంకీర్తన సంజీవిని



నల్లకుంట: శ్రీ వాణి మ్యూజిక్ అకాడమీ నిర్వహణ, తెలంగాణ సాంస్కృతిక శాఖ సౌజన్యంతో మల్లన్న ఆలయ ప్రాంగణంలో భజ గోవిందం సంకీర్తనా సంజీవిని కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా తపోవన శ్రీ మఠాధిపతులు శ్రీపరమహంస సద్గురువు సచ్చిదానంద సరస్వతి మహాస్వామి అనుగ్రహ భాషణ చేశారు. సంగీత అకాడమీ ప్రిన్సిపాల్ యరగొల్ల శ్రీనివాస్ యాదవ్ స్వర కల్పనలో విద్యార్థులు ఆలపించిన కీర్తనలు ఆకట్టుకున్నాయి. కల్యాణ ఆనంద పీఠం ప్రతినిధి డాక్టర్ పులిగడ్డ హనుమంత రాయ శర్మ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో బ్రహ్మకుమారి చంద్రశేఖర్, చింతల రమేష్, డాక్టర్ ఎల్.సురేష్ గౌడ్ పాల్గొన్నారు.

రామ మందిర అక్షింతల పంపిణీ



ఊరేగింపులో పాల్గొన్న కార్పొరేటర్ ఎ.పావని వినయ్‌కుమార్ తదితరులు

చిక్కడపల్లి: అయోధ్య శ్రీరామ మందిరం ప్రాణప్రతిష్ఠ పూజిత అక్షింతల పంపిణీ మంగళవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా గాంధీనగర్ డివిజన్ కార్పొరేటర్ ఎ.పావనివినయ్‌కుమార్, బీజేవైఎం నగర మాజీ అధ్యక్షులు ఎ.వినయకుమార్, సంఘపరివార్, ఆర్ఎస్ఎస్ కార్యకర్తలతో కలిసి ఇంటింటికి వెళ్లి అయోధ్య అక్షింతలను అందచేశారు. ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లోని శ్రీ లక్ష్మీ గణపతి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఊరేగింపును ప్రారంభించారు. ఈనెల 15 వరకు అక్షింతల పంపిణీ కొనసాగుతుందని ఆమె తెలిపారు. కార్యక్రమంలో సంఘ్ పరివార్ కార్యకర్తలు వెంకటరమణ, రామారావు, రాజేశ్వర్, పలువురు మహిళలు పాల్గొన్నారు.

పద్మశాలి సంఘం కేలండర్ ఆవిష్కరణ



కేలండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్, రాపోలు ఆనందభాస్కర్ తదితరులు

ముషీరాబాద్: ముషీరాబాద్ నియోజకవర్గ పద్మశాలి సంఘం అధ్యక్షులు అతినగరం సురేష్‌నేత ఆధ్వర్యంలో రూపొందించిన కేలండర్‌ను మంగళవారం ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, మాజీ ఎంపీ ఆనంద్‌భాస్కర్, తెలంగాణ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు మార్తారమేష్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు మంతెన దశరథ్, అంకం చంద్రమౌళి, బైరీ మనోహర్, సోమ సతీష్, బొడ్డు తిరుపతి, శేర్‌పల్లి గణేష్, శ్రీధర్, బోనం ఊర్మిల, రూపా, దీపా, నారాయణమూర్తి, కందగట్ల వెంకటేష్, రచ్చ గౌరీశం, బొమ్మల సతీష్, కర్నాటి శ్రీనివాస్ పాల్గొన్నారు.

రైలు ఎక్కబోతూ..

ప్రమాదవశాత్తు కిందపడి వృద్ధుడి మృతి



మృతి చెందిన గోవిందు

కాచిగూడ: రైలు ఎక్కబోతూ ప్రమాదవశాత్తు జారి పడి ఓ వృద్ధుడు మృతి చెందిన ఘటన కాచిగూడ రైల్వే పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం చోటు చేసుకుంది. రైల్వే హెడ్ కానిస్టేబుల్ వీఎల్ చారి కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. రంగారెడ్డి జిల్లా, అవంతినగర్ ప్రాంతానికి చెందిన గోవిందు (73) గుంతకల్ వెళ్లేందుకు కాచిగూడ రైల్వే స్టేషన్‌కు వచ్చారు. రైలు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు కిందపడటంతో తీవ్రంగా గాయపడిన అతను అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు. రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బైరి నరేష్‌పై దాడి అనైతికం

కవాడిగూడ: బైరి నరేష్, అంబేద్కర్ వాదులపై బీజేపీ మతోన్మాదుల దాడులు అనైతికమని మూఢనమ్మకాల నిర్మూలన సంఘం హైదరాబాద్ నగర కమిటీ నాయకులు సీహెచ్ నగేష్ అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... జనవరి 1న ఏటూరు నాగారం గ్రామంలో సంఘం నిర్వహించిన విజయ్‌దివాస్ కార్యక్రమాన్ని స్థానిక బీజేపీ నాయకులు అడ్డుకోవడం దారుణమన్నారు. ఇది భావ ప్రకటన స్వేచ్ఛకు విఘాతం కలిగించడమేనని ఆయన పేర్కొన్నారు. గతంలో బైరి నరేష్ అయ్యప్పస్వాములపై చేసిన వ్యాఖ్యాలకు ఇప్పుడు క్షమాపణచెప్పాలని కోరడం విడ్డూరంగా ఉందన్నారు. క్షమాపణ చెప్పి వెళ్లిపోతున్న ఆయన వాహనంపై రాళ్లు, కర్రలతో దాడిచేయడం వారి అజ్ఞానానికి నిదర్శనంగా పేర్కొన్నారు. ప్రభుత్వం జోక్యం చేసుకుని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు.



మూఢనమ్మకాలపై పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న నగేష్ తదితరులు

న్యూసెన్స్ కేసులో ఇద్దరు యువకులకు జైలు



షేక్ షాహీద్



ముబాషీర్ అబ్దుల్

చిక్కడపల్లి: మద్యం మత్తులో ప్రజలకు ఇబ్బంది కలిగిస్తున్న ఇద్దరు యువకులను సికింద్రాబాద్ 13వ ఎంఎం కోర్టు రెండు రోజుల జైలుశిక్ష విధిస్తూ మంగళవారం తీర్పు చెప్పింది. ఇన్‌స్పెక్టర్ డి.శ్రీనివాస్‌రెడ్డి కథనం మేరకు..దోమలగూడ ఎన్టీఆర్ స్టేడియం పరిసరాల్లో నివసించే షేక్ షాహీద్ అలియాస్ షకీర్, ముబాషీర్ అబ్దుల్ ప్రతిరోజూ మద్యం సేవించి స్టేడియానికి వచ్చే వారితో గొడవ పడేవారు. స్థానికుల ఫిర్యాదుతో నిందితులను అదుపులోకి తీసుకున్న పోలీసులు వారిపై కేసులు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. విచారణ చేపట్టిన న్యాయస్థానం నిందితులకు రెండు రోజుల జైలు శిక్ష, రూ..250 జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చింది.